క్లుప్తంగా

లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న భగత్ సింగ్ లారీ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

నడిగూడెం : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ షేక్.సోంద్‌మియా (45) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దీంతో శనివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భగత్‌సింగ్ లారీ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, అడ్మిషన్ల గడువు పొడిగింపు

మేళ్లచెరువు : ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు ఈనెల 11 వరకు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ పొనగండ్ల నారపరెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. చదువు మధ్యలో ఆపివేసినవారు పదవ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని, పది పాసైన వారు ఇంటర్‌ను ఒక్క సంవత్సరంలో పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. అడ్మిషన్ల కోసం రికార్డు షీట్, ఆధార్, కుల ధృవీకరణ పత్రం, పాస్ ఫొటోతో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పూర్తి వివరాలకు మేళ్లచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

11 వరకు అవకాశం

గరిడేపల్లి : ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ కోసం ఈ నెల 11వరకు గడువు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, ఎంఈవో చత్రునాయక్ తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ 6304949238ను సంప్రదించాలని కోరారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దాత, నిర్వాహకులు, మాలధారులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని శనివారం దాత సీహెచ్.శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 500 మాలధారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారాంసింగ్, సూర్యారెడ్డి, రంగా, నాగరాజు, మాలధారులు ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



విద్యార్థుల ప్రయోగాలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ లోకేష్

మునగాల : ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, అందుకోసం పాఠశాల తరగతి గదే ఒక ప్రయోగశాల కావాలని, ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మునగాల ఎస్‌ఐ పి.లోకేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయంలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫ్రేయర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన ప్రయోగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలతో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో సైన్స్ ఫ్రేయర్ నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి.సలీమ్ షరీఫ్, ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కోటిరెడ్డి పరామర్శ

పెద్దవూర: మండలంలోని పెద్దగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నగూడెం గ్రామానికి చెందిన, పెద్దవూర ఎంపీడీవో కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి కురాకుల రామలింగయ్య (57) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి చిన్నగూడెంలోని ఆయన నివాసానికి వెళ్లి రామలింగయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, సర్పంచ్ కూన్‌రెడ్డి మల్లారెడ్డి, లింగయ్య, సుంకిరెడ్డి సంజీవరెడ్డి, బెడుదూరి వెంకట్‌రెడ్డి, పవన్ తదితరులు ఉన్నారు.

యాసంగి సాగుకు సన్నద్ధం

- బోర్లు, బావుల కింద నార్లు పెంచుతున్న రైతన్నలు
- పలు గ్రామాల్లో వెదజల్లుట, డ్రమ్‌సీడర్ సాగు చేసేందుకు ఏర్పాట్లు
- ఆరుతడి పద్ధతిలోనైనా సాగునీరు ఇవ్వాలని వేడుకోలు



బృందావనపురం వద్ద నారుమడి

నడిగూడెం : మండలంలోని రైతులు యాసంగి సాగుకు సన్నద్ధం అవుతున్నారు. నారు పెంచే పనుల్లో నిమగ్నమయ్యారు. మండల కేంద్రంతో పాటు బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, కరివిరాల, వెంకట్రాంపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం, శ్రీరంగాపురం, రత్నవరం, ఎకలాస్‌ఖాన్‌పేట, తెల్లబల్లి గ్రామాల్లో బోర్లు, బావుల కింద సాగు పనులు చేసుకుంటున్నారు. చాకిరాల, రామాపురం, సిరిపురం, కాగిత రామచంద్రాపురం గ్రామాల్లో సాగర్ ఎడమ కాల్వ నుంచి మోటార్ల ద్వారా నీటిని తరలించి సాగు చేపడుతున్నారు. కాగా, వానాకాలం పంట దిగుబడి ఆశాజనకంగానే వచ్చింది. ఎకరానికి దాదాపు 40 నుంచి 45 బస్తాల దిగుబడి వచ్చింది. అయితే వానాకాలం సీజన్‌లో సరైన వర్షాలు లేకపోవడంతో సాగర్ నీరు కూడా రాలేదు. దీంతో రైతులు బోర్లు, బావుల కింద దాదాపు 15 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. పంటకు మద్దతు ధర కూడా ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఆనందంలో ఉన్నారు.



సిరిపురం వద్ద విత్తనాలు వెదజల్లుతున్న రైతు

వెదజల్లే పద్ధతిలో సాగుకు మొగ్గు

గ్రామాల్లో రోజురోజుకూ కూలీల కొరత ఏర్పడడం సాగుకు పెట్టుబడులు కూడా పెరుగుతుండడంతో రైతులు అధిక శాతం కూలీలపై ఆధారపడకుండా వెదజల్లే పద్ధతిపై మొగ్గు చూపుతున్నారు. నారు పోసి పెంచాలంటే సమయం కూడా ఎక్కువ పడుతుందని, విత్తనాలను వెద్దజల్లే పద్ధతిపై అధికంగా ఆసక్తి చూపుతున్నారు. ఈ విధానంలో కూలీల ఖర్చు తగ్గడంతో పాటు, నారుమడి పెంచే ఖర్చులు తగ్గుతాయని రైతులు అంటున్నారు. అలాగే డ్రమ్ సీడర్ పద్ధతిపై కూడా పలువురు రైతులు మొగ్గు చూపుతున్నారు.

సాగర్ నీరివ్వాలి

యాసంగి సాగుకు సాగర్ నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. సాగర్ ప్రధాన కాల్వకు అనుబంధంగా ఉన్న కొమరబండ మేజర్, కొత్తగూడెం, పాలారం మేజర్ కాల్వల ద్వారా ఆరుతడి విధానంలో నీటినందించాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రజాప్రతినిధుల గైర్హాజరుపై ఎంపీపీ ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లకుమళ్ల జ్యోతి

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ లకుమళ్ల జ్యోతి అధ్యక్షతన మొక్కుబడిగా సాగింది. ప్రజాసమస్యలపై చర్చించాల్సిన ప్రజాప్రతినిధుల్లో ఎక్కుమంది సమావేశానికి గైర్హాజరయ్యారు. ఏడుగురు ఎంపీటీసీలకు గాను నలుగురు, 17 మంది సర్పంచ్‌లకు గాను ఐదుగురు మాత్రమే హాజరయ్యారు. కాగా, సమావేశంలో ఆయా శాఖల అధికారులు నివేదిక చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ లకుమళ్ల జ్యోతి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒక్కసారి జరిగే సమావేశాలకు కూడా ప్రజాప్రతినిధులు, అధికారులు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు కింది స్థాయి సిబ్బందిని సమావేశానికి పంపిస్తున్నారని, దీంతో పలు అంశాలపై చర్చించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోతుందన్నారు. ఈసారి జరిగే సమావేశానికి కింది స్థాయి సిబ్బంది కాకుండా అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, ఎంపీడీఓ శంకరయ్య, చిల్లేపల్లి, కల్లూరు, సోమారం ఎంపీటీసీలు తిప్పన లక్ష్మి, నందిపాటి నాగవేణి, మధురావాణి, సర్పంచ్‌లు మనోజ్, ప్రియాంక, సుంకరవాణి, అమృతరెడ్డి, నాగరాజు ఉన్నారు.

అంజిరెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు



అంజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, చందర్‌రావు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన అన్నెం పెద్ద అంజిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, వేనేపల్లి చందర్‌రావులు అన్నారు. శనివారం అంజిరెడ్డి మృతదేహాన్ని వారు సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం కల్పించి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో లక్ష్మీనారాయణరెడ్డి, ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వెంకటాచారి, భాషబోయిన భాస్కర్‌రావు, సాగర్‌రెడ్డి, పాపిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

సాక్షి స్పెల్ బీలో 'జయ' విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో జయ పాఠశాల ప్రిన్సిపాల్ వేణు

కోదాడ : కోదాడ పట్టణంలోని జయ పాఠశాలలో సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ బీ- 2023 పోటీ పరీక్ష ఫలితాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చిలువేరు వేణు శనివారం తెలిపారు. కేటగిరి -3లో 13 మంది, కేటగిరి- 4లో ఏడుగురు విద్యార్థులు రెండవ లెవల్‌కు ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అభినందించారు.

అనంతగిరిలో అధికం.. కోదాడలో కనిష్టం

- బద్ధకించిన కోదాడవాసులు
- నియోజకవర్గంలో పురుషుల కన్నా స్త్రీ ఓట్లే అధికంగా నమోదు



కోదాడలో ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న మహిళా ఓటర్లు

కోదాడ : కోదాడ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో అనంతగిరి మండలంలో అధికంగా 90.38 శాతం పోలింగ్ నమోదైంది. కోదాడ పట్టణంలో ఓటర్లు బద్ధకించారు. ఇక్కడ 76 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైంది. 2018 ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 89.49 శాతం పోలింగ్ నమోదైంది. 2023 ఎన్నికల్లో మాత్రం అది 85.56 శాతంగా నమోదైంది. తగ్గిన 3.93 శాతం పోలింగ్ ఎవరికి కలిసి వస్తుందనే విషయంలో ఆయా పార్టీలు తర్జన భర్జన పడుతున్నాయి. కాగా, కోదాడ పట్టణంలో విద్యావంతులు ఓటింగ్‌కు దూరంగా ఉండగా పల్లెల్లో మాత్రం ఓటర్లు అత్యధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉద్యోగం, చదువురిత్యా దూర ప్రాంతాల్లో ఉన్నవారికి సమయానికి బస్సులు దొరకకపోవడం ఓట్లు వేయక పోలింగ్ శాతం తగ్గిందని పలువురు అంటున్నారు.

జోరుగా బెట్టింగ్

కోదాడ నియోజకవర్గంలో గెలుపు ఓటములపై పందెంరాయుళ్లు భారీగా పందేలు కాస్తున్నారు. కోదాడ నియోజకవర్గం ఆంధ్ర ప్రాంతానికి దగ్గరగా ఉండడంతో కృష్ణా జిల్లాలో కూడా జోరుగా పందేలు కాస్తున్నారు. కోదాడలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తుందని ఎక్కువ మంది పందేలు కాస్తుండగా, అదే స్థాయిలో కాకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుస్తాడని కొంత మంది పందేలు కాస్తున్నారు. ఆదివారం మద్యం దుకాణాలు బంద్ కావడంతో పలువురు శనివారమే భారీగా మద్యం కొనుగోలు చేస్తూ కనిపించారు. కోదాడలో కాంగ్రెస్ నాయకుడు ఒకరు పట్టణంలో ఉన్న డీజేలన్నింటిని ఆదివారం అద్దెకు తీసుకున్నాడు. మరో నాయకుడు పట్టణంలోని దుకాణాల్లో ఉన్న టపాసులు మొత్తం కొనుగోలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

పురుష ఓటర్లకు మించి..

కోదాడ నియోజకవర్గంలో పురుష ఓటర్లకు మించి స్త్రీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1,28,039 మంది పురుష ఓటర్లు ఉండగా వీరిలో 1,00,983 మంది ఓటు వేశారు. వీరి ఓటింగ్ శాతం 85.55గా నమోదైంది. స్త్రీ ఓటర్లు 1,23,500 మంది ఉండగా వీరిలో 1,05,688 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరి ఓటింగ్ శాతం 85.57 గా ఉంది. అంటే పురుష ఓటర్ల కన్నా 0.02 శాతం స్త్రీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ట్రాన్స్ జెండర్లు 15 మంది ఓటర్లుగా నమోదు చేసుకోగా కేవలం ఐదుగురు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నాసిరకం ఇసుకతో బ్రిడ్జి నిర్మాణం

- పనులను అడ్డుకున్న గ్రామస్తులు



బ్రిడ్జి నిర్మాణానికి కాంట్రాక్టర్ డంపు చేసిన ఇసుక

మునగాల : మండల పరిధిలోని తాడువాయి శివారులో గల గురప్పవాగుపై సుమారు రూ.2.60 కోట్ల వ్యయంతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నాసిరకం ఇసుకను వినియోగిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గురప్పవాగులో ఉన్న నాసిరకం ఇసుకను బ్రిడ్జి నిర్మాణం కోసం పెద్దఎత్తున తరలించి డంపు చేస్తుండడంతో గ్రామస్తులు గుర్తించి శనివారం నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో సదరు కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, అజమాయిషి చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నాసిరకంగా బ్రిడ్జి నిర్మిస్తే అనతి కాలంలోనే కూలిపోయే ప్రమాదముందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్థానిక ఆర్ అండ్‌బీ అధికారి సత్యనారాయణను వివరణ కోరగా ప్రస్తుతం తాను ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నానని, విధులు పూర్తయిన వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు అవ్వండి



రక్తదానం చేస్తున్న బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

కోదాడఅర్బన్ : యువత రక్తదానం చేసి ప్రాణ దాతలు అవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రక్తహీనతతో బాధపడుతున్న మునగాల మండల మాధవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు పశువుల వీరమ్మకు ఓ పాజిటీవ్ రక్తం అవసరం కావడంతో ఆయన ముందుకు వచ్చి స్థానిక బ్లడ్ బ్యాంక్‌లో రక్తం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో సాటి మనిషికి సహాయం చేయాలని, ధనవంతులు దానం చేస్తే బీదవారు ఉండరని, ప్రతిఒక్కరూ సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు.

ఎన్నికల్లో కార్యకర్తల కృషి అభినందనీయం



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషి అభినందనీయం అని సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బీజేపీ గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల్లో పని చేసిన ప్రతి కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని బాలాజీ గార్డెన్‌లో శనివారం నియోజకవర్గ ఎన్నికల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజం అని అన్నారు. బీజేపీ కార్యకర్తలు సరిహద్దుల్లో దేశం కోసం యుద్ధం చేసే సైనికుల్లా పని చేశారన్నారు. జనసేన, ఎమ్మార్పీఎస్ బలపర్చడం, బీసీ ముఖ్యమంత్రి ప్రకటించడం కలిసొచ్చిందన్నారు. నరేంద్రమోదీ మీద ఉన్న విశ్వాసం, బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందన్నారు. గతంలో దామోదర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి పాలనను వ్యాపార వర్గాలు చూశారని, ఈసారి సంకినేనిని గెలిపించాలని వ్యాపార వర్గాలు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయడానికి అధికార పార్టీ అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసిందని, బీజేపీ కార్యకర్తల సహకారంతోనే పోల్ మేనేజ్మెంట్‌తో పక్కాగా పని చేశామన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది



దామోదర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రజినీకుమారి

భానుపురి (సూర్యాపేట) : దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి రజినీకుమారి అన్నారు . శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాదపూర్వంకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ లో ఉండి సేవ చేసేందుకు గత నెల 18న టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తాను చేరడం జరిగిందని తెలిపారు .దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గెలుపు పవనాలు వీస్తున్నాయని తెలిపారు. బడుగు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గెలవడం ఖాయమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోటని మరోమారు రుజువు కాబోతుంది అన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ మృతి

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నాగెళ్ల శ్రవణ్‌కుమార్ (52) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. శ్రవణ్‌కుమార్ మృతి పట్ల ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మండల పరిషత్ అధికారి ఉమేష్‌చారి, మండల పంచాయతీ అధికారి మారయ్య, కార్యాలయం సిబ్బంది రణధీర్‌రెడ్డి, శిల్పిక నివాళులర్పించారు.

వెలిశాలలో అయ్యప్ప మహా పడిపూజ



వెలిశాలలో పూజలు చేస్తున్న అయ్యప్పస్వాములు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో శనివారం అయ్యప్ప స్వాములు మహా పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాల దారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో గురు స్వాములు శ్రీనివాస్, చారి, మహేష్, వెంకన్న, యాదగిరి, నరేష్, లింగన్న పాల్గొన్నారు.

కౌంటింగ్‌పై ఉత్కంఠ !

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 3వ తేదిన ఓట్ల లెక్కింపులో భాగంగా తొలి కౌంటింగ్ మిర్యాలగూడ నియోజకవర్గానిదే కావడంతో ఉత్కంఠ నెలకొంది. దీంతో ప్రధాన పార్టీలు అయినా బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తల్లో టెన్షన్ ప్రారంభం అయింది. బీఆర్‌ఎస్ గెలుస్తుందని ఆ పార్టీ కార్యకర్తలు. కాదు కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుందని ఈ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అ దే విధంగా మేధావులు, ఉద్యోగులు, యువకులు మాత్రం ఏ టీ స్టాల్ వద్ద ఉ0న్న గెలుపు ఓటములపైనే ప్రధాన చర్చ సాగుతుంది. కాగా అభ్యర్థులకు ప్రధాన శ్రేణి నాయకులు ఇచ్చిన రిపోర్ట్ ఒకటి అయితే ద్విశ్రేణి నాయకులు ఇచ్చిన రిపోర్ట్ ఒకటిగా ఉండటంతో అభ్యర్థుల్లో అందోళన నెలకొంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు నువ్వా, నేనా అనే విధంగా ఉండగా ఆ పార్టీ నుంచి ఈ పార్టీలోకి.. ఈ పార్టీ నుంచి ఆ పార్టీలోకి వచ్చిన కార్యకర్తలతోనే ఆందోళన నెలకొంది. కొంత మంది రెండు పార్టీల గెలుపు ఓటములపై బెట్టింగ్‌లను కూడా పెట్టారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను తొలి ఫలితం మిర్యాలగూడ కావడంతో ఈ ఉత్కంఠకు ఒంటిగంటలకు తేరపడనున్నది.

కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ ఖాయం



పద్మావతికి అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మునగాల : కోదాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్.పద్మావతికి భారీ మెజార్టీ రావడం ఖాయమని పలువురు పార్టీ మండల నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శనివారం వారు కోదాడలోని క్యాంపు కార్యాలయంలో పద్మావతిని కలిసి ముందస్తుగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పద్మావతి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, కొప్పుల జైపాల్‌రెడ్డి, గరిణె శ్రీధర్, బోళ్ల వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లేపల్లి శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెలిచినా.. ఓడినా ప్రజాపక్షమే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం అభ్యర్థి మట్టిపల్లి సైదులు

కోదాడఅర్బన్ : అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినా.. ఓడినా ప్రజల పక్షమే ఉంటానని సీపీఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నిల సందర్భంగా ప్రజలు నియోజకవర్గంలో తిష్టవేసిన అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటి పరిష్కారానికి ఉద్యమాలు చేస్తానన్నారు. తన గెలుపు కోసం పనిచేసిన పార్టీ నాయకులకు కళాకారులకు, మీడియాకు, ఎన్నికల సందర్భంగా సహకరించిన ఎన్నికల అధికారులకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం రాబోయే ప్రజా తీర్పును గౌరవస్తానని, భవిష్యత్తులో ప్రజల మనసును గెలుచుకుంటానని అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, ప్రజాసంఘాల నాయకులు సైదా, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సహజం

మోతె : ఎన్నికల్లో అభ్యర్థులకు గెలుపు ఓటములు సహజమని, ప్రజా తీర్పును గౌరవిస్తామని మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం మోతె మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట సీపీఎం నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థికసాయం



అర్వపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-2005 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థిని కోమటిపల్లికి చెందిన నున్న గణిత తల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో గణిత కుటుంబానికి శనివారం రూ.9,500 ఆర్థికసాయం తోటి విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బూర్గుల రాంబాబు, మామిడి రవి, బూర్గుల భాగ్యమ్మ, సూరారపు శ్రీను, ఎం. శ్రీను, కె. శ్రీను, ఉషశ్రీ, సరిత, శైలజ, రాజేష్, సుధాకర్, లింగయ్య, వీరాస్వామి, నాగేంద్రబాబు, నాగరాజు, సందీప్‌రెడ్డి, భాగ్యమ్మ, కౌసర్‌భేగం, అలివేలు, విష్ణు, రమేష్, శ్రీను, ప్రవీన్, పరమేష్, యల్లయ్య, సతీష్, రేణుక, సంజయ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రూ.30 వేలు అందజేత

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరిలోని ప్రాచీన శివాలయంలో అర్చకునిగా పని చేస్తున్న సాంబయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో అర్చకుడు సాంబయ్యకు శనివారం అదే గ్రామానికి చెందిన నెమురుగొమ్ముల రాము రూ.30 వేల ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దుంపల కృష్ణారెడ్డి, శివస్వాములు నాతి వీరమల్లు, జక్కుల రమేష్, సారాజ్, వజీద్ తదితరులు పాల్గొన్నారు.